# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 203 | హైదరాబాద్ | బుధవారం | 06- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459




# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 203 | హైదరాబాద్ | బుధవారం | 06- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


రాహుల్ గాంధీకి దమ్ముంటే ఇప్పుడు

## తెలంగాణ యాత్ర చేయాలి

: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- హామీలు ఎందుకు అమలు చేయలేదో చెప్పాకే తెలంగాణలో అడుగు పెట్టాలని డిమాండ్
- ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ ఎన్నో హామీలు ఇచ్చారన్న సంజయ్
- రాహుల్ గాంధీకి ఈ దేశంలో ఎక్కడైనా తిరిగే హక్కు ఉందన్న బండి సంజయ్
- హామీలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా ఉందన్న బీజేపీ ఎంపీ

2 లో



అగ్ర కులాలకు నిమ్న కులాల వారు

# కనిపించరు

- సంచలన వ్యాఖ్యలు చేసిన రాహుల్
- దేశంలో కులవ్యవస్థ, కులవివక్ష ఉందని అంగీకరిద్దాం
- కులగణన ద్వారా ఎవరి వద్ద ఎంత ఆస్తులు ఉన్నాయో తెలుతుంది
- తెలంగాణలోని కులగణన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్న రాహుల్ గాంధీ

2 లో



మహారాష్ట్ర ఎన్నికలకు ముందు

## శరద్ పవార్ అనూహ్య ప్రకటన

- భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేయబోనని ప్రకటించిన రాజకీయ దిగ్గజం
- రాజ్యసభ ఎంపీ పదవీకాలం ముగిసిన తర్వాత పోటీకి దూరంగా ఉంటానని వెల్లడి
- ప్రజలకు సేవ చేయడం మాత్రం ఆపబోనన్న రాజకీయ కురువృద్ధుడు

2 లో



# నేడే లాస్ట్ డేట్

- మూడు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు నేడే లాస్ట్
- త్వరలో ఖాళీ కానున్న రెండు టీచర్, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీలు

2 లో




## చరిత్రలో కనీవినీ ఎరుగని విచిత్ర వాతావరణం

- సౌదీ ఎడారిలో హిమపాతం..
- ఏడాదంతా పొడిగా ఉండే అల్-జౌఫ్ ప్రాంతంలో భారీ హిమపాతం
- నేల, రూడ్లపై పేరుకుపోయిన మంచు
- ఎప్పుడూ చూడని దృశ్యాలను చూసి ఆశ్చర్యపోతున్న స్థానికులు
- వైరల్‌గా మారిన ఫొటోలు, వీడియోలు

2 లో



## ఇంటింటి సర్వే విధుల్లో టీచర్లు..!

- సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ
- ఇంటింటి కుటుంబ సర్వే విధుల నుంచి ఎస్జీటీలను మినహాయించాలన్న హరీశ్ రావు
- సర్వేలకు ఎస్జీటీలను ఉపయోగించడం విద్యా హక్కు చట్టం ఉల్లంఘన అని వెల్లడి
- ఈ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపిస్తుందన్న హరీశ్ రావు

2 లో



# జనసేన అందరి పార్టీయా.. కాదా?

: పవన్ కల్యాణ్‌పై మంద కృష్ణ మాదిగ తీవ్ర ఆగ్రహం
- మూడో మంత్రి వేరే సామాజిక వర్గం నుంచి ఎందుకు లేదని ప్రశ్న
- ఎన్నికల సమయంలో సీటు కోరితే ఇవ్వలేదని ఆవేదన
- పవన్ కల్యాణ్ మీద తమ ఆవేదన ఇప్పటిది కాదన్న మంద కృష్ణ
- హోంశాఖపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన మంద కృష్ణ

హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

జనసేన అందరి పార్టీయా? లేక ఒకటి రెండు కులాల పార్టీయా? అని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ప్రశ్నించారు. కూటమి కేబినెట్లో జనసేన తరఫున ముగ్గురికి మంత్రి పదవులు దక్కాయని గుర్తు చేశారు. ఇందులో పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్‌కు మంత్రి పదవులు ఇవ్వడాన్ని తాము అర్థం చేసుకోగలమని... కానీ మూడో మంత్రి పదవిని మాత్రం బీసీకో... ఎస్సీకో... ఎస్టీకో ఇవ్వాలి కదా అన్నారు.నాయకుడిగా మీరు, మీరు కష్టకాలంలో ఉన్నప్పుడు నాదెండ్ల మనోహర్ మీ వెంటే ఉన్నారు కాబట్టి ఆయనకు ఇవ్వడాన్ని కూడా తప్పుబట్టనని చెప్పారు. కానీ మూడో పదవి ఇతర సామాజిక వర్గాలకు ఇవ్వాల్సిందన్నారు. అప్పుడే సామాజిక న్యాయం పాటించినట్లు అవుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉమ్మడి తూర్పుగోదావరిలో రెండు సీట్లను, ఉమ్మడి కడప జిల్లాలోని రైల్వేకోడూరులో జనసేన పోటీ చేసిందని, ఇక్కడ ఏదో ఒకచోట నుంచి తమ సామాజిక వర్గానికి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని తాము పవన్ కల్యాణ్‌ను కోరామన్నారు. మూడు ఎస్సీ


మిగతా 2లో...



# చరిత్రలో కనీవినీ ఎరుగని విచిత్ర వాతావరణం

**ఢిల్లీ, ప్రజాక్షేత్రం:**

గల్ఫ్ దేశం సౌదీ అరేబియాలో ఎండలు తీవ్రంగా ఉంటాయనే విషయం తెలిసిందే. అయితే చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రస్తుతం విభిన్నమైన వాతావరణ పరిస్థితులు అక్కడ నెలకొన్నాయి. ఎడారిలోని పలు ప్రాంతాల్లో భారీగా హిమపాతం పడుతోంది. నేలపై తెల్లగా పేరుకుపోయిన మంచు స్థానికులను అమితాశ్చర్యానికి గురిచేస్తోంది. శీతాకాలం రాకముందే మంచు కురుస్తోందని స్థానికులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇటీవల భారీగా వర్షాలు పడ్డాయని, ఇప్పుడు మంచు కురుస్తోందంటూ స్థానికులు సోషల్ మీడియా వేదికగా ఫొటోలు, వీడియోలు షేర్ చేశారు.అల్-జాఫ్ ప్రాంతంలో భారీ హిమపాతం నమోదవుతున్నట్టు చెబుతున్నారు. నిజానికి అల్-జాఫ్ ప్రాంతం ఏడాదంతా పొడిగా ఉంటుంది. శుష్క వాతావరణానికి ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతంలో వర్షాలు, మంచు అస్సలు పడవు. కానీ చరిత్రలో తొలిసారి అక్కడ మంచు కురుస్తోంది. ఇది అక్కడి వాతావరణంలో సరికొత్త అధ్యయనమని నిపుణులు అంటున్నారు.ఇటీవల నమోదయిన భారీ వర్షపాతం మంచు కురవడానికి కారణమని, భారీ వర్షాలు సుందరమైన జలపాతాలను కూడా సృష్టించిందని సౌదీ వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో భారీ వర్షాలు, వడగళ్లు పడతాయని హెచ్చరించారు. ఈ తుఫానులకు తోడు బలమైన గాలులు వీస్తాయని అప్రమత్తం చేశారు. రోడ్లపై వాహనాల్లో ప్రయాణించేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.కాగా అసాధారణ ఈ వాతావరణం కేవలం సౌదీ అరేబియాలోనే కాకుండా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో





(యూఏఈ) కూడా ఉంది. అక్టోబర్ 14న యూఏఈ వాతావరణ సంస్థ ఊహించిన దాని కంటే ఎక్కువ వర్షపాతం నమోదయింది. ఉరుములు, మెరుపులతో పాటు అనేక ప్రాంతాల్లో వడగళ్లు పడ్డాయి.

## మహారాష్ట్ర ఎన్నికలకు ముందు శరద్ పవార్ అనూహ్య ప్రకటన

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

రాజకీయ కురువృద్ధుడు, మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన ఎన్సీపీ (ఎస్‌పీ) అధినేత శరద్ పవార్ మహారాష్ట్ర ఎన్నికలకు ముందు సంచలన ప్రకటన చేశారు. భవిష్యత్‌లో ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేసే ఉద్దేశం లేదని ఆయన వెల్లడించారు. రాజ్యసభ ఎంపీ పదవీకాలం పూర్తయిన తర్వాత తిరిగి కొనసాగాలా లేదా అనేదానిపై ఆలోచిస్తానని ఆయన వెల్లడించారు. ప్రస్తుత రాజ్యసభ ఎంపీ గడువు సమీపిస్తోందని ఆయన పేర్కొన్నారు."నేను 14 సార్లు ఎన్నికల్లో పోటీ చేశాను. లోక్‌సభకు పోటీ చేయను. ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయబోను. ఏ ఎన్నికల్లోనూ మీరు నన్ను ఓడించలేదు. ప్రతి ఎన్నికలోనూ మీరు నన్ను గెలిపించారు. కాబట్టి నేను ఎక్కడో ఒక చోట ఆపాలి. కొత్త తరాన్ని తీసుకురావాలి. అయితే నేను సామాజిక సేవను వదలడం లేదు. నాకు అధికారం అక్కర్లేదు" అని శరద్ పవార్ పేర్కొన్నారు. తన మనవడు యుగేంద్ర పవార్‌కు మద్దతుగా బారామతి నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల బహిరంగ ర్యాలీలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొత్త తరానికి బాధ్యతలు అప్పగించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా శరద్ పవార్ నొక్కి చెప్పారు. ప్రజలకు సేవ చేయడానికి తాను ఏ ఎన్నికల్లోనూ గెలవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. "నేను అధికారంలో లేను. నేను రాజ్యసభలో ఉన్నాను. రాజ్యసభ ఎంపీ గడువు ఇంకా ఒకటిన్నర సంవత్సరాలే మిగిలి ఉంది. నేను ఇప్పటికే 14 ఎన్నికల్లో పోటీ చేశాను. ఇంకా ఎన్నిసార్లు పోటీ చేస్తాను. కొత్త తరానికి అవకాశం ఇవ్వాలని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల వారికి, ఆదివాసీలకు అవకాశం ఇవ్వాలి. ప్రస్తుతం నేను చేస్తున్న సేవను కొనసాగించడానికి ఎన్నికలు అవసరం లేదు. "జాతీయ రాజకీయాలు మాత్రమే చేయాలని 30 సంవత్సరాల క్రితం నేను నిర్ణయించుకున్నాను. రాష్ట్ర బాధ్యత అంతా అజిత్ పవార్‌కు అప్పగించాను. దాదాపు గత 25 నుంచి 30 ఏళ్లుగా రాష్ట్ర బాధ్యతలు అజిత్ పవార్ వద్దే ఉన్నాయి. ఇక వచ్చే 30 ఏళ్ల కోసం ఏర్పాట్లు చేయాలి" అని శరద్ పవార్ వ్యాఖ్యానించారు. కాగా ఇప్పటివరకు ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అజిత్ పవార్‌పై మేనల్లుడు యుగేంద్ర పవార్ పోటీ చేస్తున్నారు. పవార్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న బారామతి నియోజకవర్గంలో వీరిద్దరూ తలపడుతుండడం ఆసక్తికరంగా మారింది. కాగా పవార్ రాజ్యసభ పదవీకాలం 2026 సంవత్సరంలో పూర్తవుతుంది.

## సింహాచలంలో ఘనంగా నాగుల చవితి వేడుకలు

**- నాగేంద్రుడుకి పూజలు నిర్వహించిన భక్తులు**



**సింహాచలం..నవంబర్ 5(ప్రజాక్షేత్రం)**

:నాగుల చవితి పర్వదినం సందర్భంగా నాగదేవతను పూజించడం హిందూ పండుగలలో అతి ముఖ్య సాంప్ర దాయమని సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయము సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. మంగళవారం నాగుల చవితి పర్వదినం సందర్భంగా సింహాచలం గోశాల ప్రాంతం లో గంట్ల శ్రీనుబాబు దంపతులు భక్తులు తో కలిసి పుట్టలో పాలు పోశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కార్తీక మాసం లో వచ్చే ముఖ్య పండుగలో నాగుల చవితి ముఖ్యమైనది గా పేర్కొన్నారు..తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నాగదేవతను పూజిస్తారని తెలిపారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇది ఎంతో ఆరాధనీయమైన పర్వదినమన్నారు.ఈ పండుగను కార్తీక మాసంలో శుక్ల పక్షం చవితి తిథి రోజున జరుపుకుంటున్నారని తెలిపారు. అలాగే ప్రజలను నాగదేవత చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.

## ఇంటింటి సర్వే విధుల్లో టీచర్లు..!

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు విద్యార్థులు, టీచర్లకు శాపాలుగా మారుతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఇంటింటి కుటుంబ సర్వేలకు టీచర్లను ఉపయోగించవద్దని సూచించారు. ఈ మేరకు ఆయన సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఇంటింటి కుటుంబ సర్వే విధుల నుంచి ఎస్జీటీలను మినహాయించాలన్నారు.సర్వేలకు ఎస్జీటీలను ఉపయోగించడం అంటే విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించడమే అన్నారు. సర్వేకు ఎస్జీటీలు, హెడ్ మాస్టర్‌లను భాగం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. ఇది నిబంధనలకు విరుద్ధమన్నారు. సర్వేలకు టీచర్లను వినియోగించి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.36,559 ఎస్జీటీలను, 3,414 మంది ప్రధానోపాధ్యాయులను ఈ సర్వేలో భాగం చేస్తూ నవంబర్ 1న విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు నిబంధనలకు విరుద్ధమన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకే పాఠశాలలు నిర్వహించాలనేది ఈ ఉత్తర్వుల సారాంశంగా కనిపిస్తోందన్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం, ఉపాధ్యాయులను జనాభా గణన లెక్కలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయ విధులు, పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ, స్థానిక ప్రభుత్వాలకు జరిగే ఎన్నికలకు సంబంధించిన విధులకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేస్తోందన్నారు.ఇవి కాకుండా మరే ఇతర పనులకు వినియోగించకూడదని విద్యా హక్కు చట్టం చెబుతోందన్నారు. ఈ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కోసం ఉపాధ్యాయులను వినియోగించుకోవడం విద్యా హక్కు చట్ట ఉల్లంఘన కిందికే వస్తుందన్నారు.

## రాహుల్ గాంధీకి దమ్ముంటే ఇప్పుడు తెలంగాణ యాత్ర చేయాలి

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

గతంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని... ఆయనకు దమ్ముంటే ఇప్పుడు తెలంగాణలో ఆరు గ్యారెంటీలకు సంబంధించి తెలంగాణ యాత్ర చేయాలని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాకే రాహుల్ గాంధీ తెలంగాణలో అడుగు పెట్టాలన్నారు.హామీలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో సెంట్రల్ లైబ్రరీకి, యూనివర్సిటీకి వెళ్లి మరీ యువతకు రాహుల్ గాంధీ హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళలు, రైతులతో పాటు అన్ని వర్గాల వారికీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చారన్నారు.వాటిని అమలు చేయకుండా ఈ రోజు తెలంగాణకు వస్తున్నారని... అందుకే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీ నేతలు అయినా... ఈ దేశంలో తిరిగే హక్కు ఉందని... కానీ హామీలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా రాహుల్ గాంధీపై ఉందన్నారు.

## ప్రొఫెసర్ పి.ప్రేమానందం నీ కలిసి అభినందనలు తెలిపిన ఆంధ్ర యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు

**విశాఖపట్నం, నవంబర్ 5(ప్రజాక్షేత్రం):**

పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ హెచ్. ఓ. డి ప్రొఫెసర్:పి. ప్రేమానందం గారిని మర్యాదపూర్వకంగా కలిసి భగవద్గీత ఒక అవలోకన అనే పుస్తకాన్ని అందజేసి రీసెర్చ్ స్కాలర్ హాస్టల్ చీఫ్ వార్డెన్ గా నియమితులైనందుకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి: యు. నాగరాజు మాట్లాడుతూ రీసెర్చ్ స్కాలర్ హాస్టల్ విద్యార్థులకు హాస్టల్ లో ఏటువంటి ఇబ్బందులు రాకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రొఫెసర్: ప్రేమానందం సానుకూలంగా స్పందించి కచ్చితంగా విద్యార్థులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని ఎటువంటి ఇబ్బందులు రాకుండా విద్యార్థులకు హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల అభ్యున్నతి




కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ కమిటీ నాయకులు జె.అభిషేక్, కె. శివ రాజ్ కుమార్, కె.కంజీరా, శివా రెడ్డి,సందీప్, నూతన్ పాల్గొన్నారు.

## ఏపీకి చేరుకున్న నాగ సాధు అలియాస్ మహిళ అఘోరీ

**జోడుగుళ్ళ పాలెం, నవంబర్ 5(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ నుంచి నేరుగా ఏపీకి చేరుకున్న నాగ సాధు అలియాస్ మహిళ అఘోరీ విశాఖకు చేరు కున్నారు.నాగుల చవితి శుభ సందర్భంగా జోడిగుడ్లపాలెంలోని నాగ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు హిందుత్వాన్ని కాపాడడం మహిళల రక్షణ,గో సంరక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తానని చెప్పారు.తన శక్తులు తెలుసుకోవాలంటే హిమాలయాల కు వస్తే చూపిస్తానని ముఖ్యంగా ధర్మ పరిరక్షణ కోసం ఎంత దూరమైనా



వెళ్తానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయన కుటుంబానికి తన ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అన్నారు.

## అగ్ర కులాలకు నిమ్న కులాల వారు కనిపించరు..

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

తెలంగాణలో కులగణనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు.ప్రపంచంలో ఎక్కడా లేని ఈ కులవ్యవస్థ ఇండియాలోనే ఉందని రాహుల్ మండిపడ్డారు. కుల వివక్షత వల్ల ఎంత ఇబ్బంది ఉంటుందో అర్థం చేసుకోగలనని చెప్పారు. దేశం ఆర్థికంగా ఎదగాలంటే దాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మేధావులు, ప్రొఫెసర్లు కులగణనపై మాట్లాడి సూచనలు చేశారు. ప్రొఫెసర్లు చెప్పిన విషయాలను రాహుల్ గాంధీ స్వయంగా నోట్ చేసుకున్నారు.

## జనసేన అందరి పార్టీయా.. కాదా?

మెదటిపేజీ తరువాయి

స్థానాలలో తాము ఒక్కటైనా ఇవ్వాలని కోరితే వాటిని మాలలకు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడే తాము తమ అసంతృప్తిని వ్యక్తం చేశామని... కలిసి ఆవేదన వెళ్లగక్కుతామంటే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు.

**పవన్ మీద మా ఆవేదన ఇప్పటిది కాదు**

పవన్ కల్యాణ్ అందరికీ పెద్దన్న పాత్ర పోషించాలనుకుంటే ఆ పార్టీ తరఫున బీసీ లేదా ఎస్సీ లేదా ఎస్టీలకు మంత్రి పదవి ఇవ్వలేదని ప్రశ్నించారు. జనసేన కేవలం కాపులకు మాత్రమే పెద్దన్నగా కనిపిస్తోందని... మాకు అయితే ఆయన పెద్దన్న కాదని విమర్శించారు. పవన్ కల్యాణ్ మీద తమ ఆవేదన ఇప్పటిది మాత్రమే కాదన్నారు.

**హోంశాఖపై పవన్ వ్యాఖ్యల మీద స్పందించిన మంద కృష్ణ**

హోంమంత్రి అనిత శాఖ మీద పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల మీద మంద కృష్ణ స్పందించారు. పవన్ కల్యాణ్ శాఖలో ఏదో తప్పు జరిగితే మరో మంత్రి మాట్లాడటం సమంజసమేనా? అని ప్రశ్నించారు. ఆయన శాఖలో ఏదో లోపం జరిగితే... మరో మంత్రి కల్పించుకొని... పవన్ కల్యాణ్ వద్ద ఉన్న శాఖ నేను నడిపి చూపిస్తానని అంటే ఎలా ఉంటుంది? అని చురక అంటించారు. కేబినెట్ అంటే కుటుంబమన్నారు. హోంశాఖపై ఆయన చేసిన వ్యాఖ్యలను మంద కృష్ణ తప్పుబట్టారు.

## నేడే లాస్ట్ డేట్

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు దరఖాస్తు ప్రక్రియ గడువు రేపటితో ముగియనుంది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గంతో పాటు వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజక వర్గం, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతోంది.గతంలో ఓటు ఉన్న వారు కూడా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేయాలంటే మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాల్సిందేనని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఓటర్ల ముసాయిదా జాబితా ఈనెల 23న ప్రచురించనున్నట్లు తెలిపింది. దానిపై డిసెంబరు 9 వ తేది వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అభ్యంతరాలను పరిశీలించి తుది జాబితాను డిసెంబరు 30న విడుదల చేయనుంది. వచ్చే ఏడాది మార్చి 29 తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ సీనియర్ నేత టి. జీవన్ రెడ్డి, టీచర్ ఎమ్మెల్సీలు రఘోత్తం రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డిల పదవీకాలం ముగియనుంది.పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా పోటీ చేయడానికి పెద్ద సంఖ్యలోనే అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ చుట్టూ తిరుగుతున్నారు టికెట్ కావాలని పలుమార్లు పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ పడేందుకు ప్రస్తుతం ఇండిపెండెంట్లు కూడా ఎక్కువ సంఖ్యలోనే ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామాలు చేసి మరి పోటీ పడేందుకు పలువురు సిద్ధమవుతున్నారు.2019 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 1,96,321 మంది ఓటర్లుగా నమోదయ్యారు. దానితో పోలిస్తే ఈసారి పట్టభద్రుల ఓట్లు భారీగా పెరిగే అవకాశముందటున్నారు అధికారులు. 2019 పట్టభద్రుల ఎన్నికల్లో 17 మంది అభ్యర్థులు పోటీ పడగా కాంగ్రెస్ తరఫున జీవన్ రెడ్డి విజయం సాధించారు. ఆయన ఎమ్మెల్సీ పదవి గడువు 2025 మార్చి 29వ తేదీతో ముగియనుంది. తెలంగాణలో కాంగ్రెస్‌తో పాటు ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, బీజేపీలు ఈ ఎన్నికలపై కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో చివరిసారిగా మే నెలలో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి.

## చిరుత పులి దాడిలో మేకల మృతి

**నారాయణపేట నవంబర్ 05 (ప్రత్యక్షేత్రం):**



నారాయణపేట జిల్లా నారాయణపేట మండలంలోని ఘనమోని బండ గ్రామ శివా రు లో చిరుత పులి దాడిలో రెండు మేకలు మృతి చెందాయని బాధితులు పేర్కొన్నారు. వెంకటప్ప తన మేకలను మేత కోసం సోమవారం అడవికి తీసుకెళ్లారు. వాటిలో రెండు మేకలు కనిపించకపోవడం మంగళవారం అడవిలో వెతకగా రెండు మేకలు మృతి చెంది కనిపించాయి. చిరుత పులి చేసిన దాడిలో మృతి చెందాయని బాధితుడు వాపోయారు. చిరుత సంచారంతొ గ్రామస్తులు భయాందోళనల చెందుతున్నారు. అయితే చిరుత సంచారంపై క్లారిటీ రావాల్సింది.

# సొంత డబ్బులు 6 లక్షలతో రోడ్డు బాగుచేసిన యువకులు

- అనంతసాగర్ సదాశివపేట రోడ్డు.
- అధికారులకు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోపోవడంతో గుంతలను మట్టి పోసి పూడ్చిన సురేష్.





**కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 5**

రోడ్డును బాగు చేయాలని కోరిన అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో సొంతంగా యువకులే సొంతంగా కష్టపడిన జీతంలోంచి డబ్బులతో రోడ్డును బాగుచేసుకొని ఆదర్శంగా నిలిచారు అనంతసాగర్ గ్రామానికి చెందిన తొంట సురేష్ అతని స్నేహితులు. కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ నుండి సదాశివపేట వరకు వెళ్లే 10కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా గతుకులు, గుంతలు, రోడ్డు పక్కల చెట్లు, పిచ్చి మొక్కలు పొదలతో వామనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగే ది. రోడ్డును బగుచేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే, టిజిఐఐసి చైర్మె న్, స్థానిక ప్రజా ప్రతినిధులకు చెప్పిన అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడంతో అనంతసాగర్ గ్రామానికి చెందిన యువకులు ముందుకు వచ్చి రోడ్డును బాగుచేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరక యాతన అనుభవిస్తున్న ప్రజల బాదలు, కష్టాలను చూసి నిత్యం చూసి చలించిపోయిన అనంతసాగర్కు చెందిన సురేష్ అతని స్నేహితులు వసీం, రియాజ్లు రోడ్డును బాగు చేసేందుకు నడుం బిగించారు. సొంత డబ్బులు 6లక్షల రుపాయలు సరుష్ సమ కూర్చగా వసీం, రియాజు నిత్యం జెసిబిలు, ట్రాక్టర్లతో చదు ను చేసి రోడ్డుపై గుంలను పూడ్చివేయించి బాగుచేశారు. రోడ్డు పక్క న ఉన్న పొదలను చెట్లను తొలగించి రోడ్డుపై గుంతల్లో మొరం వేసి రోడ్డును బాగు చేసి అందరకి ఆదర్శంగా నిలిచి పోయారు.

## భాదిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

- చిలుముల మదన్‌రెడ్డి



**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్, 5 (ప్రజాసేత్రం):**

మనోహరాబాద్ మండలం పోతారం వద్ద శనివారం రాత్రి జరిగిన అతి ఘోర రోడ్డు ప్రమాదం గురించి తెలుసుకున్న మన నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి స్వయానా వచ్చి వారిని పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ ప్రమాదంలో మృతి చెందిన నలుగురి కుటుంబ సభ్యులకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి . ఈ ప్రమాదంలో మృతి చెందిన పోతారం గ్రామానికి చెందినవారు మన్నె ఆంజనేయులు(50) మరదలు లావణ్య(30) లావణ్య కూతుర్లు సహస్ర ( 9) శాన్వి (7) లకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారు మరియు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామ్ రెడ్డి , శివంపేట మాజీ ఎంపిటిసి జంగం వెంకటేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, నర్సింహారెడ్డి ఘోర రోడ్డు ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు వారి కుటుంబాలకు పరామర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారు. 10.000 రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు.

## హనుమాన్ దేవాలయ తృతీయ వార్షికోత్సవ కరపత్రికను ఆవిష్కరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



**సంగారెడ్డి నవంబర్ 05 (ప్రజాక్షేత్రం):**

సదాశివపేట పట్టణంలోని మద్దికుంట చౌరస్తాలో నెలకొల్పినటువంటి శ్రీ వైష్ణవి మాత, హనుమాన్, ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయము తృతీయ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రికను ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తన నివాసంలో పులిమామిడి రాజు తన కరకమలములచే ఆవిష్కరించారు. తదుపరి శ్రీ హరిచంద్ర మహారాజ్ మాట్లాడుతూ తేది 13-11-2024 బుధవారం నుండి తేది 15- 11- 2024 శుక్రవారం వరకు శ్రీ హరి చందర్ పూర్వమఠం నుండి శ్రీ వైష్ణవి హనుమాన్ ద్వాదశ జ్యోతిర్లింగముల వరకు 51 కలశములతో శోభాయాత్ర జరుగుతుందని, 13వ తేదీ రోజు గోపూజ, గజారోహణం, గణపతి పూజ, అగ్ని ప్రతిష్ట, గణపతి హెూమం, జరుగుతుందని, 15 వ తేదీన ఆవాహిత దేవత పూజ, మహా రుద్రాభిషేకం, శ్రీ రుద్ర హెూమం, పూర్ణాహుతి, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమములు జరుగుతాయని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ అవధూత గిరి మహారాజు బర్దిపూర్, శ్రీశ్రీ దేవగిరి మహారాజ్ ముంగి స్వాములు విచ్చేయుచున్నారని తెలియపరిచారు. తదుపరి పులిమామిడి రాజు మాట్లాడుతూ దైవ చింతన అనేది మనిషికి ఉల్లాసాన్ని, ఆనందాన్ని మరియు భక్తి పరవశాన్ని కలిగిస్తుందని అన్నారు. ఇట్టి భగవత్ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పత్రికా ముఖంగా కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఫుల్ సింగ్ మహారాజ్, లక్ష్మణ్, శివకుమార్ ముదిరాజ్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, నల్ల ఆనంద్ (చిన్న ), రాము, అఖిల్, నరేష్, మనోజ్, సోమ శంకర్, మునిపల్లి రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## మళ్లీ రంగంలోకి..

- గ్యాప్ తీసుకోలేదు.. అలా వచ్చిందంతే..
- ఆ ప్రాంతంలోని భూ ఆక్రమణలపై హైడ్రా ఫోకస్..



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

అక్రమణలపై ఉక్కుపాదం మోపిన హైడ్రా.. కాస్త విరామం ఇచ్చింది. అతి త్వరలో అంతకుమించి అనేలా యాక్షన్ షురూ చేయబోతున్నట్టు తెలుస్తోంది. ఇందులోభాగంగా మియాపూర్ స్టాలిన్‌నగర్‌లోని సర్వే నంబర్ 100, 101లపై దృష్టి సారించింది. ఈ సర్వే నంబర్లలో దాదాపు 550 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులో వంద ఎకరాలకు పైగా భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఇప్పుడా భూములపైనే ఆరాతీస్తోంది హైడ్రా. ఉమ్మడి రాష్ట్రంలో మియాపూర్ భూముల్ని వేలం వేసేందుకు అప్పటి ప్రభుత్వాలు ప్రతిపాదించాయి. అయితే సుప్రీంకోర్టులో కేసులు ఉండటంతో ఏమీ చేయలేకపోయారు. ఈ క్రమంలో అధికారులు చర్యలు తీసుకుంటే బాగానే ఉండేది. కానీ అంతులేని నిర్లక్ష్యం వహించడంతో కబ్జాకోరులు పేట్రేగిపోయారు. పక్కా సర్వే నంబర్లు, బై నంబర్లతో పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగాయి.

ఇక మియాపూర్ భూములు తమకు ఇవ్వాలంటూ వేలాది మంది మహిళలు ఆక్రమించుకునేందుకు ప్రయత్నించడం అప్పట్లో హెచ్ఎండీఏను ఉలిక్కిపడేలా చేసింది. మొదట్లో గుడిసెలు వేసుకునేందుకు ప్రయత్నించారు వాళ్లంతా. ఆ తర్వాత గుడి నిర్మాణానికి సిద్ధమయ్యారు. వారిని సముదాయించేందుకు పోలీసులు అన్ని రకాల ప్రయత్నాలు చేశారు. 144 సెక్షన్ విధించినా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో చివరకు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చింది.

**105 ఎకరాలు మాయమైనట్టు గుర్తింపు**

పేదల దండయాత్రతో హెచ్ఎండీఏ అధికారుల్లో కదలిక వచ్చింది. ముందుగా భూముల లెక్క తీశారు. రికార్డుల్లో 105 ఎకరాలు మాయమై.. 445 ఎకరాలు ఉన్నట్టు గుర్తించారు. ఉన్న భూమిలో రెండు కోట్ల 65లక్షల రూపాయలతో ఫెన్సింగ్ వేయాలని టెండర్లు పిలిచారు. కానీ ఆ పనులు కూడా పట్టాలెక్కలేదు. చూస్తుండగానే వందెకరాలకు పైగా సర్కారు భూమి.. అక్రమార్కుల పాలయింది. ఎకరాకి కనీసం 30కోట్ల వరకు ఉంటుందని అంచనా. అంటే హెచ్ఎండీఏ అధికారుల నిర్లక్ష్యంతో 3వేల కోట్లకు పైగా విలువైన భూములు అన్యాక్రాంతమయ్యాయి. లేటెస్ట్‌గా ఈ కబ్జాకాండపై గురిపెట్టింది హైడ్రా. ప్రభుత్వ భూమి ఎంత.. కబ్జాకి గురైందన్న వివరాలు సేకరిస్తోంది.

**సర్కారు భూములకు రిజిస్ట్రేషన్ చేసిందెవరు?**

సర్వే నంబర్ 100, 101లో ఉన్న భూమి ఎంత? ఎన్ని ఎకరాల్లో నిర్మాణాలు వెలిశాయి? నిర్మాణాలు చేపట్టిన వాళ్లకు రిజిస్ట్రేషన్ చేసిందెవరు? ఏయే స్థాయి అధికారులు సహకరించారన్న కోణంలో హైడ్రా ఆరాతీస్తోంది. కూల్చివేతల మొదలయ్యాక ఎవరైనా కోర్టుకెళ్లినా.. ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చాలా పకడ్బందీగా వ్యవహరిస్తోంది హైడ్రా. ఈ సారి కూల్చివేతలు మొదలెడితే.. ఎవరొడ్డొచ్చినా ఆగేదేలే అన్నట్టుగా ముందుకెళ్లాలని భావిస్తోంది హైడ్రా..

## విప్లవోద్యమ వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం

- సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) దమ్మపేట మండలంనాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం**

**ప్రజా క్షేత్రం న్యూస్ ( నవంబర్ 5 ) :**



భూమి, భుక్తి ,పేద ప్రజల విముక్తి కోసం పోరాడుతూ భారత విప్లవోద్యమంలో ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన విప్లవ వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించుకోవాలని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) దమ్మపేట మండల నాయకులు పండూరి వీరబాబు, కాకా వెంకటేష్ లు పిలుపునిచ్చారు. సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ 1 నుండి 9 వరకు భారత విప్లవోద్యమ వీరుల స్మారక వారోత్సవాలను పురస్కరించుకొని పార్కలగండి, చిల్లగుంపు, కొత్తూరు గ్రామా ల లో ఎర్రజెండాలను ఎగురవేసి అమరవీరులను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభ లో వారు మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ఆర్థిక సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను,స్వదేశీ, విదేశీ సామ్రాజ్యవాద పెట్టుబడిదారి కంపెనీలకు కట్టబెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు దేశంలో 78 సంవత్సరాల పార్లమెంటరీ పాలనలో పేదలకు ఉచిత విద్య, వైద్యం, భద్రతతో కూడిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో మరియు పేదరికం, నిరుద్యోగం, కుల,మత ఆర్థిక అసమానతలు రూపుమాపడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. దేశంలో ప్రజల సంక్షేమాన్ని, ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకుండా దేశాన్ని మతోన్మాద ఫాసిజం వైపు తీసుకెళ్తు, దేశ లౌకిక వ్యవస్థ విచ్చన్నానికి పాల్పడుతున్నారు తీవ్రంగా ఆక్షేపించారు. రాష్ట్రంలో 420 హామీలను ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు. పాలకవర్గ పార్టీలన్ని ఒకే టానుగుడ్డలన్న విషయాన్ని మర్చిపోకూడదని, ప్రభుత్వాలు మారిన ప్రజల వెతలు, తలరాతలు మాత్రం మారటం లేదని, ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చేది కమ్యూనిస్టు విప్లవకారులేనన్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని కోరారు.ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన విప్లవకారులను స్ఫూర్తిగా తీసుకొని కులం, మతం, దోపిడీ, పీడన, అణచివేత లేని సమ సమాజ స్థాపన కోసం జరిగే నూతన ప్రజాస్వామిక విప్లవ పోరాటాల్లో ప్రాణాలను ఇచ్చిన బత్తుల వెంకటేశ్వరరావు, దొరన్న, ఏనుగు అప్పయ్య, రాయల సుభాష్ చంద్రబోస్, డి వి కృష్ణ, ధర్మన్న, కాచన పల్లి అమరవీరులు కోటన్న, పరశురామన్న, చింత లక్ష్మి, నంబూరి సీతారామరాజు, సుసేన, పొట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, చంద్ర పుల్లారెడ్డి, అనేకమంది అమరవీరులు వారు నమ్మిన సిద్ధార్థ కోసం ప్రాణాలర్పించారని వారి ఆశయాలలో ప్రజలంతా క్రియాశీలక భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ నాయకులు కణితి వినోద్, కాక బజారు, రాజ్ కుమార్, వెంకటేష్, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై హెల్మెట్ లేకుండా దొరికితే దబిడి దిబిడే.!

- ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక..

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**




హైదరాబాద్‌లో ఇక నుంచి హెల్మెట్ లేకుండా టూ వీలర్ నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. రాజధానిలో మూడు రోజుల్లోనే హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతూ ముగ్గురు వాహనచోదకులు ప్రాణాలు కోల్పోయారని సిటీ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని నగరంలో ట్రాఫిక్ రూల్స్ కఠినతరం చేశామని చెప్పారు. హెల్మెట్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 215 మంది చనిపోయారని ట్రాఫిక్ పోలీస్‌లు ప్రకటించారు. వారిలో 100 మంది ద్విచక్ర వాహన చోదకులే అని పేర్కొన్నారు. వీరిలో 46 మంది హెల్మెట్ ధరించని కారణంగానే చనిపోయారని, హెల్మెట్ ధరిస్తే క్షతగాత్రులుగా మారే ప్రమాదం 70 శాతం, మృత్యువాతపడే ముప్పు 40 శాతం తగ్గుతుందని వివరించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే చోదకులకు రిస్క్ మూడు రెట్లు ఎక్కువ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే నగరంలోని ద్విచక్ర వాహనచోదకులు 100 శాతం హెల్మెట్ ధరించేలా చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని అన్నారు. అదే విధంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ పైనా దృష్టి పెడుతున్నామని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించని వారికి రూ. 200, రాంగ్ రూట్ డ్రైవింగ్‌కి రూ. 2 వేలు జరిమానా విధిస్తామని తెలిపారు.

## బాబోయ్.. చికెన్ బిర్యానీ తిని యువతి మృతి..

- మరికొంత మందికి తీవ్ర అస్వస్థత..

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**



ఇటీవలే హైదరాబాద్‌లో మోమోస్ తిని ఓ మహిళా చనిపోగా.. సుమారు 50 మంది అస్వస్థతకు గురైన విషయం మర్చిపోక ముందే.. మరో విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. నిర్మల్ జిల్లా కేంద్రంలో.. చికెన్ బిర్యానీ తిని ఓ యువతి మృతిచెందిగా మరో 15 మంది తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారు. రెండు రోజుల క్రితం బోథ్ మండల కేంద్రంలోని సెయింట్ థామస్ స్కూల్ సిబ్బంది ఐదుగురు కలిసి నిర్మల్‌లోని గ్రిల్ నైన్ హెూటల్లో భోజనం చేశారు..చికెన్ బిర్యానీ తిన్నారు. వీరిలో ఫూల్ కాళీ బాయి అనే 19ఏళ్ల యువతి తీవ్ర అనారోగ్యానికి గురైంది. దాంతో ఆమెను హుటాహుటినా ఆస్పత్రికి తరలించారు. కానీ, చికిత్స పొందుతూ మృతిచెందింది. ఈ ఘటనపై యువతి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో కామారెడ్డికి తరలించారు. కాగా, గ్రిల్ నైన్ మల్టీ కుజైన్ రెస్టారెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పాఠశాల యజమాన్యం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.ఇదే హెూటల్లో నవంబర్ 4 సోమవారం రాత్రి భోజనం చేసిన దాదాపు 20 మంది కూడా అస్వస్థతకు గురైనట్టుగా తెలిసింది.. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టుగా సమాచారం.. అయితే.. ఈ ఘటనపై అధికారులకు ఫిర్యాదు చేయగా.. వెంటనే రంగంలోకి దిగి.. ఆ హెూటల్?ను తనిఖీ చేసి సీజ్ చేశారని తెలిసింది. మృతి చెందిన యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గ్రిల్ నైన్ రెస్టారెంట్ పై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు బోథ్ పోలీసులు.




బుధవారం 06 నవంబర్ 2024

ప్రజాక్షేత్రం

# యూత్ ఫుల్ ఫ్యామిలీ సినిమా పేక మేడలు

- పేకమేడలు సినిమా యూనిట్ విశాఖలో సందడి చేసింది.



నీలగిరి మామిళ్ళ దర్శకత్వంలో రాకేష్ వర్రే నిర్మాణంలో యూత్ ఫుల్ ఫ్యామిలీ సినిమా పేకమేడలు చిత్రం ప్రమోషన్ లో భాగంగా సోమవారం డాబాగార్డెన్స్ వద్ద గల 7లాంప్ హోటల్లో ప్రెస్ మీట్ నిర్వహించారు.హీరోజి వినోద్ కిషన్ మాట్లాడుతూ, క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మించిన ఈ సినిమా ఈనెల 19 న విడుదల అవుతుంది అన్నారు. స్మారన్ మంచి సంగీతం అందించారు అని పేర్కొన్నారు. సినిమా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగా ఇచ్చారు అన్నారు. తనకు హీరోగా ఇది తొలి సినిమా. ఈ సినిమా తప్పకుండా విజయవంతం అవుతుంది అన్నారు. మధ్య తరగతి కుటుంబం నేపథ్యంలో తీసిన చిత్రం ఇది. అందరికీ నచ్చే సినిమా ఇది. ఇందులో హీరో పాత్ర పరిస్థితులు బట్టి ఊసరవెల్లి మాదిరిగా మారుతుంది అని చమత్కరించారు.సినిమా తప్పకుండా విజయవంతం అవుతుంది.దర్శకుడు నీలగిరి మామిళ్ళ ఈ సినిమా బాగా తెర కెక్కించారు అన్నారు.నిర్మాత రాకేష్ వర్రె మాట్లాడుతూ, సినిమా ప్రమోషన్ కోసం విశాఖ రావడం ఇదే తొలిసారి అని తెలిపారు. తాను గతంలో బాహు బలి, మిర్చి సినిమాల్లో నటించాను అని గుర్తు చేశారు.సినిమాల మీద ఆసక్తితో నే నిర్మాణ రంగంలోకి కూడా వచ్చాను. మంచి సినిమా తీస్తే ప్రేక్షకులు మీడియా ఆదరిస్తారు అని పేర్కొన్నారు. చిత్రం ట్రైలర్ కి ఇప్పటికే మంచి ఆదరణ వచ్చింది. విశాఖ ప్రేక్షకులు సినిమాలు బాగా ఆదరిస్తారు అని సంతోషం వ్యక్తం చేశారు. తాను హీరోగా నటించిన సినిమా విశాఖ లోనే తీశాం అని తెలిపారు. తాను విశాఖ అల్లుడిని అని తెలిపారు. మద్య తరగతి ప్రజలు పడే బాధలు, హాస్య భరితంగా తెర కెక్కించాం. ఆఖరి అరగంట క్లైమాక్స్ సినిమాకి హైలైట్ అవుతుంది అన్నారు. సినిమా టికెట్ రేట్లు తగ్గించే ప్రయత్నాలు చేస్తాం అన్నారు. స్మారన్ మంచి సంగీతం అందించారు అని ప్రశంసించారు. కథ డిమాండ్ ఆధారంగానే వేరే హీరోను తీసుకున్నాం అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# అందాల కపూర్ క్లోజప్ క్లీవేజ్ షో



రన్ రాజా రన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ సీరత్ కపూర్. బాలీవుడ్‌తో పాటు ఇతర భాషల్లో కూడా నటించిన ఈ కపూర్ బ్యూటీకి ఆశించిన స్థాయిలో సక్సెస్ లు దక్కలేదు. అయితే సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే ఫోటోలకు మాత్రం మంచి క్రేజ్ ఉంది ఈ మధ్య కాలంలో సినిమాల్లోనే కాకుండా ఓటీటీ షో లు మరియు సిరీస్ ల్లో కూడా నటిస్తుండటం వల్ల రెగ్యులర్ గా వార్తల్లో ఉంటుంది. హిందీ సినిమాల్లో రాణించాలని ఆశ పడుతున్న ఈ అమ్మడు ప్రస్తుతానికి టాలీవుడ్ సినిమాలు, సిరీస్ లతో సరిపెట్టుకుంటోంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన అందాల షో కి అక్కడ ఇక్కడ అన్ని చోట్ల కూడా మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. అబ్బ అనేంత అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సాధారణంగా క్లీవేజ్ షో తో హీరోయిన్స్ కన్నుల విందు చేస్తూనే ఉంటారు. సీరత్ కపూర్ మాత్రం ఈ ఫోటోల్లో క్లోజప్ లో క్లీ వేజ్ షో తో మతి పోగొట్టింది. ఈ స్థాయి అందాల ప్రదర్శన చేస్తూ, అందంగా కనిపిస్తూ ఉన్నా కూడా పాపం సీరత్ కపూర్ కి దక్కాల్సిన గుర్తింపు, ఆఫర్లు రావడం లేదు అంటూ నెట్టింట కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి కొత్త ప్రాజెక్ట్ లు ఏమీ చేతిలో లేవని, అయితే రెండు మూడు సినిమాలు, సిరీస్ లు చర్చల దశలో ఉన్నట్లు సమాచారం అందుతోంది. ఈ ఏడాదిలోనే వాటి ప్రారంభం ఉండే అవకాశం ఉందని ఆమె సన్నిహితులు నమ్ముతున్నారు.



## ఆ సినిమాలు ఇష్టం లేదు..

# ఐనా చేస్తా!

స్టార్‌కిడ్‌గా ఇండస్ట్రీలో అడుగు పెట్టి తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపును మరియు స్టార్‌డమ్ ను సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ సోనాక్షి సిన్హా. ఈ అమ్మడు హిందీలో పలువురు స్టార్ హీరోలతో నటించి మెప్పించిన విషయం తెల్సిందే. ఈమె చేసిన ఎన్నో సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. ఈ మధ్య కాలంలో యంగ్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలను సొంతం చేసుకోలేక పోతుంది. అప్పుడప్పుడు సీనియర్ హీరోల సినిమాల్లో నటించడంతో పాటు, ఎక్కువ శాతం లేడీ ఓరియంటెడ్ సినిమాలపై ఈమె ఫోకస్ పెట్టిందనే వార్తలు వస్తున్నాయి. సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి 14 ఏళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో సోనాక్షి సిన్హా ఒక జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను వెల్లడించింది. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న సమస్యలు మొదలుకుని తన అభిరుచి వరకు అనేక విషయాలను ఆమె మాట్లాడటం జరిగింది. సోనాక్షి మాట్లాడుతూ... హారర్ సినిమాలు చూడటం, చేయడం అంటే నాకు అసలు ఇష్టం ఉండదు. అయితే ఇటీవల తాను హారర్ కామెడీ మూవీ 'కకూద' చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది. దర్శకుడు మంచి కథ తో నా వద్దకు వచ్చాడు. నేను ఎప్పుడైనా దర్శకులు మెచ్చే నటిగా ఉండాలి అనుకుంటాను. అందుకే నేను ఇష్టం లేక పోయినా కూడా కకూద చేశాను. నా పూర్తి బాధ్యత నిర్వర్తించడం ద్వారా ప్రేక్షకుల ఆదరణ లభిస్తుందని నమ్ముతున్నాను. ముందు ముందు కూడా నాకు ఇష్టం లేని సినిమాలను దర్శకుల కోసం చేసేందుకు ఎలాంటి ఇబ్బంది లేదు అంది.

# అంబానీ ఇంట పెళ్లి వేడుకలు ముగిసాయ్!



అపరకుబేరుడు ముకేష్ అంబానీ ఇంట పెళ్లి వేడుకలకు ఆదివారం జరిగిన మంగళ్ ఉత్సవ్ కార్యక్ర మంతో దిగ్విజయంగా ముగిసాయి. ఎక్కడా ఎలాంటి ఆటకం లేకుండా వివాహ వేడుకలు పూర్తయ్యాయి. వివాహం నిశ్చమైన దగ్గర నుంచి ఆరు నెలలుగా అంబానీ ఇంట పెళ్లి ఉత్సవం మొదలైంది. అప్పటి నుంచి నిన్నటి వరకూ నిర్విరామంగా నెలకో ఈవెంట్ చొప్పున సెలబ్రేషన్స్ జరిగాయి. వివాహ తేదీ దగ్గర పడేకొద్ది వేడుకలు మరింత వైభవంగా జరిగాయి. ఇక చివరి మూడు రోజులు వేడుక ప్రపంచ చరిత్రలోనే నిలిచిపోయేలా జరిగాయి. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు, రాజకీయ వేత్తలు, నాయకులు, హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ సెలబ్రిటీలు సైతం వివాహ వేడుకలో భాగమై మరింత కళను తీసుకొచ్చారు. అంబానీ ఇంట ఇదే చిట్ట చివరి వివాహం కావడంతో అంబానీ ఎక్కడా రాజీ పడకుండా వేడుకలు నిర్వహించారు. 5000 కోట్లకు పైగానే ఖర్చు చేసారు. దీంతో ప్రపంచమే అంబానీ ఇంట పెళ్లి గురించి మాట్లాడుకునేలా చేసారు. అంతకు ముందు జామ్ నగర్‌లో జరిగిన ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ అటుపై విదేశాల్లో జరిగిన సెకెండ్ ప్రీవెడ్డింగ ఎంతో వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. కుమా రుడు అనంత్ కోసం అంబానీ బంగారు వస్త్రాలే ప్రత్యేకంగా డిజైన్ చేయించారు. అందుకోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసారు. అలాగే వివాహానికి వెళ్లిన వెరీ వెరీ వెరీ ఐపాంర్టెంట్ అతిధులంద రికీ రెండు కోట్ల రూపాయల విలువ చేసే వాచ్‌లను బహుకరించా రు. పెళ్లికి వెళ్లిన అతిధుల కోసం గిఫ్టులు అందించే సంప్రదాయం మాత్రం అంబానీ ఇంటనే ఉందని మరోసారి ప్రూవ్ అయింది. ఆ సంగతి పక్కన బెడితే నేటి నుంచి అంబానీ ఫ్యామిలీ మళ్లీ బిజినెస్ పనుల్లో తలమునకల వుతుం ది. అనంత్ అంబానీ-రాధికా మర్చంట్ హనీమూన్‌కి విదేశాలకు వెళ్లనున్నారు.

# పెళ్లిలో ప్రిన్స్ ఫ్యామిలీ ఎంత అందంగా అంటే!



సూపర్ స్టార్ మహేష్ సతీసమేతంగా అంబానీ ఇంట పెళ్లి వేడుకకు హాజరైన సంగతి తెలిసిందే. మహేష్..నమ్రత...కుమార్తె సితార కలిసి ఈ వివాహానికి హాజరయ్యారు. ఇక ఈ వేడుక కోసం మహేష్ ఫ్యామిలీ ముస్తాబైన విధానం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. మహేష్ పైజామా షూట్ అచ్చం రాకుమారుడినే తలపించాడు. డిజైనర్ దుస్తుల్లో ఎంతో మనోహనంగా ముస్తాబయ్యాడు. అతడి హెయిర్ స్టైల్ - డ్రెస్-పెదాలపై సన్నని నవ్వు మహేష్ కి ఎంతో బ్యూటీని జోడించింది. మామూలుగా మహేష్ అందగాడు. అలాంటి అందానికి ఇలాంటి ఎలివేషన్ తోడైతే! ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. ఇక్క పక్కనే భార్య నమ్రతా శిరోద్కర్ ఎంతో అందంగా ముస్తాబయ్యారు. వైట్ కలర్ డిజైనర్ దుస్తుల్లో ఆకర్షణీయంగా ఆకట్టుకుంటున్నారు. గోల్డ్ కలర్ హెయిర్ స్టైల్..నెక్ పై డ్రెస్ ని మ్యాచ్ చేస్తూ డిజైన్ చేసిన నెక్లెస్ ఆమెని మరింత అందంగా తీర్చిదిద్దాయి. మరోవైపు కుమార్తె సితార సైతం అంతే అందంగా ముస్తాబైంది. అచ్చగా అమ్మని పోలిన దుస్తుల్లోనే మెరిసింది. ఫోటో సెషన్‌లో భాగంగా ముగ్గురు ఒకేచోట నవ్వుతూ కెమారికి ఫోజులిచ్చారు. ఆ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మహేష్ ఇలా వేడులకు రావడం అన్నది చాలా రేర్. కావాల్సిన వారి వేడుకలు అయితే తప్ప హాజరు కారు. దగ్గర బంధువులు, ఇండస్ట్రీలో స్టార్ హీరోల ఈవెంట్లకు మాత్రమే హాజరవుతుంటారు. అంబానీ ఇంట వేడుకకు హాజవ్వడం అన్నది ఇదే తొలిసారి. మహేష్ ముంబై పరిచయాలు పక్కనబెడితే నమ్రతకి బాలీవుడ్ సెలబ్రిటీలో మంచి స్నేహాలు ఉన్నాయి. ప్రత్యేకంగా అంబానీ ఇంట వేడుకకు వెళ్లడానికి కారణం కూడా ఆమె అని నెట్టింట ప్రచారం సాగుతోంది. త్వరలో మహేష్ పాన్ ఇండియా లో పరిచయం అవుతున్నారు. అంతకు ముందే జరిగిన ఈవేడుక అతడికి కలిసొచ్చేదే. కొత్త పరిచయాలు చేసేందుకు, పాత పరిచయాల్ని గుర్తు చేసేందుకు ఇది సరైన వేదిక.

# కోలీవుడ్ డైరెక్టర్‌తోనే బన్నీ నెక్స్ట్.. అట్లీ మాత్రం కాదు!



తగ్గేదేలే అంటూ టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్.. పుష్ప మూవీతో ఎలాంటి క్రేజ్ దక్కించుకున్నారో అందరికీ తెలిసిందే. ఆ సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారిపోయిన బన్నీ.. నేషనల్ లెవెల్ లో గుర్తింపు సంపాదించుకున్నారు. ఆ సినిమాకు నేషనల్ అవార్డు కూడా రావడంతో అందరి దృష్టి ఆయన నెక్స్ట్ సినిమాలపై పడింది. టాలీవుడ్ మాత్రమే కాదు.. అన్ని ఇండస్ట్రీలకు చెందిన సినీ ప్రియులు.. అల్లు అర్జున్ కొత్త చిత్రాలపై అంచనాలు పెట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన పుష్ప సీక్వెల్ చేస్తున్న విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఫస్ట్ పార్ట్ కు వచ్చిన క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని సుక్కూ చాలా జాగ్రత్తగా తెరకెక్కిస్తున్నారు. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు పుష్ప -2ని తీసుకురానున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్లు, సాంగ్స్ సూపర్ రెస్పాన్స్ అందుకున్నాయి. మూవీపై ఉన్న అంచనాలను మరింత పెంచాయి. అయితే ఈ మూవీ తర్వాత కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీతో బన్నీ వర్క్ చేయనున్నారని ఎప్పటి నుంచో వార్తలు వచ్చాయి. కానీ అట్లీ భారీ రెమ్యునరేషన్ డిమాండ్ చేయడంతో ఆ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయినట్లు తెలుస్తోంది. ఇప్పుడు అల్లు అర్జున్ తన తర్వాత మూవీ మరో కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ నెల్సన్ తో చేయనున్నారని ఇప్పుడు జోరుగా ప్రచారం సాగుతోంది. ఆరు నెలల క్రితం ఇలా టాక్ రాగా.. ఇప్పుడు మరోసారి వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే నెల్సన్ స్క్రిప్ట్ వినిపించారని, అల్లు అర్జున్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గత ఏడాది వచ్చిన రజనీ కాంత్ జైలర్ మూవీ భారీ హిట్ అయిన తర్వాత.. హైదరాబాద్ లో అల్లు అర్జున్ ను నెల్సన్ కలిశారట. ఆ సమయంలోనే నెల్సన్ స్టోరీ చెప్పడం.. బన్నీ అంగీకరించడం జరిగినట్లు సమాచారం. అప్పటి నుంచి వీరిద్దరూ ఆ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే నెల్సన్, అల్లు అర్జున్ మూవీ.. యాక్షన్, ఎంటర్టైన్మెంట్ సమపాళ్లలో ఉన్న స్టోరీతో రూపొందనుందని టాక్. మూవీ ఇంట్రెస్టింగ్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది. గతంలో అల్లు అర్జున్ తో బ్లాక్ బస్టర్ రేసుగుర్రం చిత్రాన్ని నిర్మించిన నల్లమల్లపు బుజ్జి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించనున్నట్లు వినికిడి. బన్నీ లైనప్ లో పలువురు డైరెక్టర్స్ ఉన్నా.. ఇతర ప్రాజెక్టుల కంటే ముందు నెల్సన్ సినిమా పూర్తి చేయడం ఫిక్స్ అని ఫిల్మ్ ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. మరి చూడాలి ఏం జరుగుతుందో.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330